epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా
Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 152 | శుక్రవారం | 08.11.2024



## కొనుగోళ్లలో రైతులను ఇబ్బంది పెట్టొద్దు

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- పాలకుర్తి నియోజకవర్గంలో విస్తృత పర్యటన

ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బందులు పెట్టొద్దని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూర్ మండల కేంద్రంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. అనంతరం జనగామ, మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్లు రిజ్వాన్ బాషా, అద్వైత్ కుమార్ సింగ్, సంబంధిత అధికారులతో కలిసి తొర్రూరులోని మిషన్ భగీరథ అతిథి గృహంలో అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు.

- మన చౌరాస్తా, తొర్రూరు

2లో..




## ప్రజలంతా సహకరించాలి

- సర్వే నోడల్ అధికారిగా పింకేశ్ కుమార్
- పర్యవేక్షణ ఆఫీసర్‌గా రోహిత్ సింగ్
- సర్వే వివరాలు వెల్లడించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా

జిల్లాలో ఈ నెల 9 నుంచి నిర్వహించే సమగ్ర ఇంటింటి సర్వేకు ప్రజలంతా సహకరించాలని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా కోరారు. గురువారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయం మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే చేపట్టిందన్నారు.

- మన చౌరాస్తా, జనగామ

3లో..

2

## ఉపాధ్యాయుడి ప్రాణం తీసిన కోతి

3

## చివరి ఆయకట్టుకు సాగునీరు ఇవ్వాలి : కడియం



## మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలి

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

4



# రైతులను ఇబ్బంది పెట్టొద్దు

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- పాలకుర్తి నియోజకవర్గంలో విస్తృత పర్యటన
- అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష

**తొర్రూరు, మన చౌరాస్తా :** ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బందులు పెట్టొద్దని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూర్ మండల కేంద్రంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. అనంతరం జనగామ, మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్లు రిజ్వాన్ బాషా, అద్వైత్ కుమార్ సింగ్, సంబంధిత అధికారులతో కలిసి తొర్రూరులోని మిషన్ భగీరథ అతిథి గృహంలో అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని, సన్న రకాలకు సర్టిఫై చేసి కొనుగోళ్లు చేయలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రైతులకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు త్వరగా మంజూరు చేయాలని, పాలకుర్తి పరిధిలోని ఇరిగేషన్ రిజర్వాయర్లు, కాల్వలు ఏదైనా మరమ్మతులు ఉంటే వెంటనే చేయాలని, కొత్త పనులకు అవసరం ఉన్న చోట ప్రతిపాదనలు పంపాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీరాజ్, జాతీయ గ్రామీణ



ఉపాధి హామీ పథకం విభాగాలలో పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. మహబూబాబాద్, జనగామ జిల్లా పరిధిలో ఇంటిగ్రేటెడ్ ఉన్నత పాఠశాలల మంజూరుకు స్థల సేకరణ చేసి ప్రతిపాదనలు పంపాలని సంబంధిత కలెక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదని అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో వరంగల్, మహబూబాబాద్ ఎంపీలు డాక్టర్ కడియం కావ్య, పోరిక బలరాంనాయక్, ప్రభుత్వ విప్ డోర్నకల్ డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## అఖండ జ్యోతి వాల్ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి

**పాలకుర్తి, మన చౌరాస్తా :** శ్రీసోమేశ్వరాలయం గుట్టపై ఈనెల 15న నిర్వహించనున్న అఖండ జ్యోతి దర్శనం వాల్ పోస్టర్‌ను రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి గురువారం తొర్రూరులో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీ కడియం కావ్య, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్, ఎమ్మెల్యే మురళీ నాయక్, ఆలయ ఈవో సల్వాది మోహన్‌బాబు, అర్చకులు డీవీఆర్ శర్మ, మత్తగజం నాగరాజు, ఆలయ సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య పాల్గొన్నారు.



# రఘునాథపల్లిలో అడిషనల్ కలెక్టర్ పర్యటన

**రఘునాథపల్లి, మన చౌరాస్తా :** జిల్లాలోని రఘునాథపల్లి మండలం నిడిగొండ, శ్రీమన్నారాయణపురం, బాంజీపేట, కంచనపల్లి గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు కేంద్రంలో ఆరబోసిన సన్న, దొడ్డు రకం ధాన్యం తేమ శాతం, తదితర మౌలిక సదుపాయాల గురించి ఆరా తీశారు. అలాగే సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం కాంటా అవ్వగానే ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలన్నారు. అనంతరం అదే మండలంలోని నిడిగొండ పరిధిలోని ఎస్సీ, బీసీ కాలనీల్లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ తీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటిని సర్వే చేసి స్టికర్లను సక్రమంగా అతికించాలని ఎన్యూమరేటర్లకు సూచించారు.



# ఉపాధ్యాయుడి ప్రాణం తీసిన కోతి



**చేర్యాల, మన చౌరస్తా :** కోతి అడ్డు రావడంతో ఓ ఉపాధ్యాయుడు ప్రమాదానికి గురై మృతి చెందిన ఘటన బండపల్లి వద్ద గురువారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. వివరాలు ఇలా ఉన్నాయి.. చేర్యాల మండలం వేచరేణి గ్రామానికి చెందిన పర్వాటకం ధర్మారెడ్డి (47) చుంచనకోట హైస్కూల్‌లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. ఎప్పటిలాగే స్వగ్రామం నుంచి గురువారం ఉదయం తన బైక్‌పై స్కూల్‌కు బయలుదేరాడు. బండపల్లి క్రాసింగ్ వద్దకు రాగానే కోతి అడ్డు రావడంతో దానిని తప్పించబోయి అదుపుతప్పి పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. ధర్మారెడ్డి మృతితో ఆయన స్వగ్రామమైన వేచరేనితో పాటు తాను పనిచేస్తున్న చుంచనకోటలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆయన మృతి పట్ల పీఆర్టీయూ నాయకులు కేవీఎన్ రెడ్డి, కె.శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్, ఐయిల్ రెడ్డి, పెరిక రాజయ్య, వేణుగోపాల్, తిరుపతి రెడ్డి, రాష్ట్రీయ పండిత పరిషత్ సంఘం ప్రధాన కార్యదర్శి గుల్లపల్లి తిరుమల క్రాంతి కృష్ణ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహమ్మద్ రావూఫ్, రాజీతో పాటు తోటి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.




# వ్యాక్సినేషన్‌తో వ్యాధులకు చెక్

**జనగామ, మన చౌరాస్తా :** చిన్నపిల్లలు, యువకులకు ముందస్తు వాక్సినేషన్ చేయడం వల్ల టైఫాయిడ్ లాంటి వ్యాధులను అరికట్టవచ్చునని చిల్డ్రన్ స్పెషలిస్ట్ సీనియర్ డాక్టర్ లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ అధ్యక్షుడు లయన్ డాక్టర్ పి.నాగేశ్వరరావు తెలిపారు. గురువారం ఉదయం ఏకశిలా పబ్లిక్ స్కూల్ ఆవరణలో లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్, సురక్ష వెల్ఫేర్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన టైఫాయిడ్ వ్యాక్సినేషన్ కార్యక్రమానికి ముందు జరిపిన అవగాహాన సదస్సుకు ఆయన అధ్యక్షత వహించారు. ఆరోగ్యంగా ఉండాలని కోరుకునే ప్రతి ఒక్కరూ పరిశుద్ధమైన నీరు, ఆహారం తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించిన పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు మాట్లాడుతూ టీకా మందు వితరణ కార్యక్రమం గత కొన్ని సంవత్సరాలుగా సురక్ష వెల్ఫేర్ సొసైటీతో కలిసి పని చేస్తూ పాఠశాలల విద్యార్థులకు రాయితీపై వాక్సినేషన్ చేయిస్తున్న ఆబాద్ క్లబ్ సభ్యులను అభినందించారు. జోన్ చైర్మన్ శ్రీభాష్యం రఘు మాట్లాడుతూ ఈ సంవత్సరం తన జోన్ పరిధిలో ఉన్న నాలుగు క్లబ్‌ల ద్వారా దత్తత పాఠశాలలన్నిటిలో టైఫాయిడ్ వాక్సినేషన్ చేయించుటకు క్లబ్‌ల సారథులను కోరారు. కార్యక్రమంలో ఏకశిల విద్యా సంస్థల కరస్పాండెంట్, కార్యదర్శి లయన్ చిర్ర ఉపేందర్ రెడ్డి, రామకృష్ణ, అబాద్ క్లబ్ కోశాధికారి పులగం సురేశ్, సురక్ష వెల్ఫేర్ సొసైటీ వ్యాక్సినేషన్ వైద్యుడు డా.కార్తీక్, సంతోష్ పాల్గొన్నారు. శిబిరంలో 570 మంది విద్యార్థులకు రాయితీపై వాక్సినేషన్ చేసినట్లు సురక్ష వెల్ఫేర్ సొసైటీ కోఆర్డినేటర్ ఆర్.కర్నాకర్ తెలిపారు.

Local News



# ప్రజలంతా సహకరించాలి

- సర్వే నోడల్ అధికారిగా పింకేశ్‌కుమార్
- పర్యవేక్షణ అధికారిగా రోహిత్ సింగ్
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లాలో ఈ నెల 9 నుంచి నిర్వహించే సమగ్ర ఇంటింటి సర్వేకు ప్రజలంతా సహకరించాలని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా కోరారు. గురువారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయం మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)ను చేపట్టిందన్నారు. ఈ సర్వే ప్రక్రియలో భాగంగా జిల్లాల్లో 6 నుంచి 8 వరకు ఇంటింటి జాబితా రూపొందిస్తున్నామన్నారు. ఈ సర్వేకు నోడల్ అధికారిగా అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్, పర్యవేక్షణ అధికారిగా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ఈ సర్వే పట్ల జిల్లా యంత్రాంగం ఎంతగానో శ్రమిస్తోందన్నారు. ఈ సర్వే ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని, అందుకోసం మూడంచెల పర్యవేక్షణ టీమ్‌లను నియమించినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్, పది మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్ వైజర్, అలాగే మండల ప్రత్యేక అధికారులను జిల్లా స్థాయి నోడల్ అధికారులు నియమించినట్టు చెప్పారు. అదే విధంగా జిల్లాలో పది శాతం రిజర్వ్ తో 1,156 ఎన్యుమరేటర్లు, 116 సూపర్‌వైజర్లు, 12 మంది మండల ప్రత్యేక అధికారులు, మున్సిపాలిటీలో మొత్తం 30 వార్డులకు ఐదుగురు ప్రత్యేక అధికారులను కేటాయించామని వివరించారు. ప్రతి ఇంటికి స్టికర్లు తప్పనిసరిగా అతికిస్తామన్నారు. ఎన్యుమెరేటర్లకు, సూపర్‌వైజర్లకు శిక్షణ ఇచ్చామని, బుధవారం 65,064 కుటుంబాలను సర్వే చేసి సమాచారం సేకరించామన్నారు. ఇందులో భాగంగా పార్ట్1 లో కుటుంబ యజమానికి సంబంధించిన కులం, మొబైల్ నంబర్, విద్య, ఉపాధి, కులవృత్తులు, ఆదాయం, పన్ను, భూములు, బ్యాంకు ఖాతాలు, విద్య, ఉపాధిలో పొందిన రిజర్వేషన్, పొందిన పథకాలు, రాజకీయ నేపథ్యం, వలసలు ఇలా వివరాలు సేకరిస్తామని అన్నారు. పార్ట్2 లో కుటుంబ వివరాలకు సంబంధించిన పొందిన రుణాలు, వ్యాపారాలు, నివాసం, స్థిర, చరాస్తి, తదితర వివరాలను సేకరిస్తామని, జిల్లా ప్రజలందరూ రేషన్, ఆధార్, ధరణి, పొలిటికల్ కు సంబంధించిన పత్రాలను మాత్రమే చూస్తామని, ఎటువంటి ప్రలోభాలకు గురికావొద్దని, ప్రజల వివరాలన్నీ గోప్యంగా ఉంచుతామని, స్వేచ్ఛగా తమ వివరాలను తెలపాలని కోరారు. అదే విధంగా ప్రజల్లో అపోహలను తొలగించి, చైతన్యపరచాలని, తమకు సహకరించాలని మీడియాను కోరారు. ఎక్కడైనా ఏదైనా సమస్య తలెత్తితే తమ దృష్టికి వెంటనే తీసుకురావాలని తెలిపారు. మావేశంలో జిల్లా పౌరసంబంధాల అధికారి పల్లవి, అదనపు పౌరసంబంధాల అధికారి శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టుకు సాగునీరు ఇవ్వాలి

**స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం**



జనగామ, మన చౌరాస్తా : వచ్చే రబీ సీజన్‌లోని చివరి ఆయకట్టు వరకు సాగునీరందించాలని, ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులకు సూచించారు. గురువారం ఆయన కలెక్టర్ రిజ్వాన్ బాషాతో కలిసి ఇరిగేషన్, రెవెన్యూ, ఎగ్జిక్యూటివ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని కాల్వలు పూర్తయినంతవరకు సాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. అశ్వరావుపల్లి రిజర్వాయర్ మెయిన్ కెనాల్, స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి నవాబుపేట వెళ్లే మెయిన్ కెనాల్ వరకు డిస్ట్రిబ్యూటరీస్ లో ఉన్న పూడికతీత పనులను, నవాబుపేట రిజర్వాయర్ కింద ఉన్న ఆయకట్టు పనులు, గండి రామారాం లిఫ్ట్ ఇరిగేషన్ పనులు, ప్యాకేజీ 6 కింద చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రిజర్వాయర్ వద్ద జంగిల్ క్లియరెన్స్, పూడికతీత పనులు, కాలువల బలోపేతం, మరమ్మతు పనులను 15 రోజుల్లో పూర్తి చేయాలని సంబంధిత ఏజెన్సీలకు సూచించారు. డిసెంబర్ నెలలో అన్ని రిజర్వాయర్ల కింద ఉన్న చెరువులను నింపే కార్యక్రమం చేపట్టాలన్నారు. జనవరి మొదటి వారంలో అన్ని పంటలకు సాగునీరు అందించే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అంతేకాకుండా ఈ నెల చివరలోపు ధర్మసాగర్, ఆర్ఎస్ ఘనపూర్, అశ్వరావుపల్లి, నవాబుపేట, గండిరామారం మొదలగు రిజర్వాయర్లలో వాటి సామర్థ్యం మేరకు దేవాదుల నుంచి నీటిని ఎత్తిపోసి పూర్తి స్థాయిలో నింపాలన్నారు.

# సయ్యద్ ఇస్మాయిల్‌కు కీలక బాధ్యతలు



**జనగామ, మన చౌరాస్తా :** కాన్ఫడరేషన్ ఆఫ్ దళిత్, ఓబీసీ, మైనార్టీస్, ఆదివాసీ ఆర్గనైజేషన్స్ జాతీయ వైస్ చైర్మన్‌గా సయ్యద్ ఇస్మాయిల్ నియమితులయ్యారు. ఈ మేరకు కాన్ఫడరేషన్ జాతీయ చైర్మన్, మాజీ ఎంపీ డాక్టర్ ఉదిత్ రాజ్ గురువారం ఆయనకు నియామకపత్రాన్ని అందజేశారు. రాజ్యాంగ పరిరక్షణ, 50 శాతం రిజర్వేషన్ల పరిమితి తొలగింపు, కులగణన, వక్ఫ్ బోర్డులో కేంద్ర ప్రభుత్వ అనవసర జోక్యం, ఉన్నత న్యాయ స్థానాల్లో రిజర్వేషన్లు, భూమి లేని పేదలకు భూమి, సమాన విద్యా, మత స్వేచ్ఛ, ప్రభుత్వ నిధులతో నడిచే సంస్థల్లో రిజర్వేషన్ల అమలు, రైతులకు కనీస మద్దతు ధర, ఆదివాసీలకు మంచి నీటి సౌకర్యం, భూమి, వసతుల కల్పన, ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం, బ్యాలెట్ పత్రాల ద్వారా ఎన్నికలు వంటి అంశాలపై ఈ కాన్ఫడరేషన్ పోరాడుతోంది. ఈ కాన్ఫడరేషన్‌లో పలు దళిత, ఓబీసీ మైనార్టీ, ఆదివాసీ సంఘాలు ఉన్నాయి. తెలంగాణకు చెందిన సయ్యద్ ఇస్మాయిల్ విద్యార్థి దశ నుంచే పలు ఉద్యమాల్లో పాల్గొన్నారు. అంబేద్కర్ భావజాలంతో అణగారిన వర్గాలకు అండగా ఉంటూ.. వారి హక్కుల కోసం పోరాడే సంస్థల్లో భాగస్వాములుగా ఉంటున్నారు. తెలంగాణ ఉద్యమంలో కోదాడ నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర నిర్వహించారు. గతంలో పలు మీడియా సంస్థల్లో జర్నలిస్టుగా పనిచేశారు. ఐజేయూ జాతీయ నేషనల్ వైస్ ప్రెసిడెంట్‌గా కూడా సేవలు అందించారు. దీనిని గుర్తించి మాజీ ఎంపీ కాన్ఫడరేషన్ చైర్మన్ ఉదిత్ రాజ్ ఆయనకు వైస్ చైర్మన్ బాధతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఇస్మాయిల్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఈ పదవిని అప్పగించారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని తెలిపారు.



# చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

- జనగామ ఏసీపీ పార్థసారథి

**జనగామ, మన చౌరాస్తా :** యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, సన్మార్గంలో నడిచి మంచి పేరు తెచ్చుకోవాలని జనాగామ ఏసీపీ పార్థసారథి సూచించారు. జనగామ జిల్లా కేంద్రంలోని బాణాపురంలో పోలీసులు గురువారం సాయంత్రం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాలతో జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ ఉత్తర్వుల మేరకు ఈ కార్డన్ సెర్చ్ నిర్వహించినట్టు చెప్పారు. బాణాపురంలో అపరిచిత వ్యక్తులు ఎవరైనా సంచిరించినా.. మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థులు అమ్మినా డయల్ 100కు సమాచారం అందించాలని స్థానికులకు సూచించారు. అమరిచిత వ్యక్తులతో ఫోన్ల కూడా మాట్లాడడం, చాటింగ్‌లు చేయవద్దన్నారు. సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరాల బారిన పడిన వారు వెంటనే 1930కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సెర్చ్‌లో సరైన పత్రాలు లేని 35 వాహనాలు సీజ్ చేయడంతో పాటు 2 బెల్టు షాపులపై రైడ్ చేసి మధ్యాన్ని సీజ్ చేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో సీఐ దామోదర్‌రెడ్డితో పాటు ఆరుగు ఎస్సైలు, పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.




# చేర్యాల రెవిన్యూ డివిజన్ కోసం ఉద్యమం

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల రెవెన్యూ డివిజన్ ప్రకటించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మైస గల్ల రాహుల్, తాడూరి భరత్ స్పష్టం చేశారు. గురువారం ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా చేర్యాలను రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని అనేక పోరాటాలను నిర్వహించినా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే రెవిన్యూ డివిజన్ ప్రకటిస్తామని ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ, అధికారంలోకి వచ్చి 11 నెలలైనా ప్రకటించకపోవడం సరికాదన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం డివిజన్ ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ మధ్యకాలంలో ఏటూరునాగారంను రెవెన్యూ డివిజన్‌గా ప్రభుత్వం ప్రకటించిందని, ఈ ప్రాంత నాయకులకు చేర్యాల రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయడంలో చిత్తశుద్ధి లేదన్నారు. ఇప్పటికైనా చేర్యాలను రెవిన్యూ డివిజన్ గా ప్రకటించకపోతే ఎస్ఎఫ్ఐ విద్యార్థులను ఐక్యం చేసి దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ నాయకులు సంజయ్ అఖిల్, నరేష్, రాజు, విక్రమ్, అశోక్ పాల్గొన్నారు.

# కొలువుదీరిన తొర్రూరు మార్కెట్ కమిటీ

**తొర్రూరు , మన చౌరాస్తా :** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ వ్యవసాయ కమిటీ ప్రమాణస్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన చైర్మన్‌గా నియమితులైన హనుమాడ్ల తిరుపతిరెడ్డితో పాటు కమిటీ సభ్యులనతో ప్రమాణ స్వీకరణ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్, వరంగల్ ఎంపీ కడియం కావ్య, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, రాష్ట్ర ఫైనాన్స్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య పాల్గొన్నారు.





## మార్కెట్ అభివృద్ధి కృషి చేయాలి : ఎమ్మెల్యే

తొర్రూరు మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేయాలని, రైతులతో సమన్వయంతో ముందుకు సాగి వారి సమస్యలు పరిష్కరించాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. మార్కెట్లో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించి, దళారుల వ్యవస్థ లేకుండా చేస్తానని తెలిపారు. బీఆర్ఎస్ విధ్వస పాలనా నుండి రాష్ట్రం ఇప్పుడుప్పుడే వికాసం వైపు పయనిస్తుదని తెలిపారు.



# చేర్యాల కోర్టుకు సిబ్బందిని నియమిస్తూ ఉత్తర్వులు

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల కోర్టుకు సిబ్బందిని కేటాయిస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జీవో కాపీని తెలంగాణ రాష్ట్ర లా సెక్రటరీ చేతుల మీదుగా చేర్యాల సీనియర్ న్యాయవాది బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూమిగారి మనోహర్ అందుకున్నారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ చేర్యాల ప్రజల చిరకాల కోరిక అయినా కోర్టు కేటాయింపు జరగడం హర్షణీయమన్నారు. ఫస్ట్ క్లాస్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ తో సహా 27 మందిని సిబ్బందిని కేటాయిస్తూ జీవో జారీ చేయడంపై న్యాయవాదులు రాజకీయ ప్రముఖులు, మేధావులు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# అరుణాచలం గిరి ప్రదక్షిణకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు

**హనుమకొండ , మన చౌరాస్తా :** అరుణాచలం గిరి ప్రదక్షిణకు తెలంగాణ ఆర్టీసీ బస్సులు నడుపుతున్నారు. అరుణాచలం గిరి ప్రదక్షిణ టూర్ ప్యాకేజీని టీజీఎస్ఆర్టీసీ ప్రకటించింది. కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి ఆలయంతో పాటు వెల్లూరులోని గోల్డెన్ టెంపుల్‌ను సందర్శించే సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు బుధవారం ఓ ప్రకటనలో తెలిపింది. హైదరాబాద్ , ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, వరంగల్, నల్లగొండ, కరీంనగర్, మహబూబ్ నగర్ నుంచి అరుణాచలానికి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు తెలిపింది. ప్యాకేజీ వివరాలకు సంస్థ కాల్ సెంటర్లు 04023450033, 04069440000 నంబర్లను సంప్రదించాలని సూచించింది.



మన చౌరాస్తా

08.11.2024 శుక్రవారం




## బెల్లంకొండ.. బాబు

# బాగా బిజీ..

మన చౌరాస్తా, సినిమా : సక్సెస్ ఫెయిల్యూర్‌తో సంబంధం లేకుండా వరుస సినిమాలు లైన్‌లో పెట్టేస్తున్నారు యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్. ఇటీవల బాలీవుడ్ ఎంట్రీ కోసం చేసిన ప్రయత్నం ఫెయిల్ అవ్వటంతో షార్ట్ గ్యాప్ తీసుకున్న సాయి శ్రీనివాస్.. మళ్లీ బిజీ అవుతున్నారు. అల్లుడు శీను సినిమాతో సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ ఇచ్చిన బెల్లంకొండ సాయి శ్రీనివాస్ కెరీర్ స్టార్టింగ్ నుంచి భారీ బడ్జెట్ మాస్ యాక్షన్ సినిమాలు మాత్రమే చేస్తూ వస్తున్నారు. అయితే ఇప్పటి వరకు కెరీర్‌లో బ్లాక్ బస్టర్ అన్న రేంజ్ హిట్ ఒక్కటి కూడా పడకపోవటంతో స్టార్ ఇమేజ్ అందుకోలేకపోయారు. రీసెంట్‌గా ఛత్రపతి రీమేక్‌తో బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చినా పెద్దగా వర్కవుట్ కాలేదు. భారీ ఆశలు పెట్టుకున్న రీమేక్ డిజాస్టర్ అయ్యింది. దీంతో షార్ట్ బ్రేక్ తీసుకున్న బెల్లంకొండ హీరో మళ్లీ టాలీవుడ్ మీద ఫోకస్ చేశారు. వరుస సినిమాలను లైన్ పెట్టి బిగ్ హిట్ కొట్టేందుకు రెడీ అవుతున్నారు. ప్రజెంట్ నాలుడు డిఫరెంట్ జానర్స్‌లో నాలుగు సినిమాలు చేస్తున్నారు బెల్లంకొండ సాయి శ్రీనివాస్. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న టైసన్ నాయుడు వర్క్ ఆల్రెడీ పూర్తయ్యింది. పీరియాడిక్ డ్రామాగా తెరకెక్కుతున్న భైరవం వర్క్ ఫైనల్ స్టేజ్‌లో ఉంది. మరో రెండు సినిమాల వర్క్‌లో బిజీగా ఉన్నారు బెల్లంకొండ సాయి శ్రీనివాస్. చావు కబురు చల్లగా ఫేం కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వంలో ఓ మిస్టరీ హారర్ థ్రిల్లర్ సినిమాలో నటిస్తున్నారు. బైరెడ్డి లుధీర్ దర్శకత్వంలో ఓ అడ్వంచరస్ ఫాంటసీ డ్రామాలో నటిస్తున్నారు. ఈ సినిమాలతో తిరిగి ఫామ్‌లోకి వచ్చేందుకు కష్టపడుతున్నారు.